పోలింగ్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలి

కావలిలో కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కావలి, మార్చి 25 ప్రభాతవార్త రానున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని, ఓటరు సహాయక కేంద్రాలతో పాటు మౌలిక వసతులు కల్పనపై ప్రత్యేక దృష్టి చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. సోమవారం కావలి పట్టణం పాతవూరులోని మున్సిపల్ హైస్కూలు, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కావలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్డీవో శీనానాయక్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఓటర్లు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపట్టామన్నారు. ఎక్కువ మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు వున్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలుసుకుని ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఎండలు, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాగునీరు అందుబాటులో వుంచడం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ర్యాంప్‌ల ఏర్పాటు, విద్యుత్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అనంతరం బిఎల్‌వోల వద్ద ఓటరు జాబితాలను కలెక్టర్ పరిశీలించారు. వికలాంగులు, వృద్ధుల ఓటర్లవివరాలనుఅడిగి తెలుసుకున్నారు.

కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్...2024

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కావలి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సివిజిల్, 1950 కాల్‌సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎఫ్ఎస్‌టి, వివిటి, ఎస్ఎస్‌టి బృందాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఉలవపాడు సమీపంలో చెక్‌పోస్టును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, మున్సిపల్ డిఇ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

సైదాపురంలో ముమ్మరంగా తనిఖీలు

సైదాపురం, మార్చి 25, ప్రభాత వార్త మండల కేంద్రమైన సైదాపురంలోని కైవల్యనది సమీపంలో ఎన్నికల నిమ్తితం ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు పోలీసు చెక్‌పోస్టు నందు ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎవరైనా మద్యం, నగదు తరలిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

మెరుగైన జీవనానికి మరోక్కసారి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవండి

జలదంకి,మార్చి 25,ప్రభాతవార్త : ఎన్నో పథ కాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసి అందరికి దక్కేలా చేశాడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.మెరుగైన జీవనానికి మరోక్క సారి జగనన్నకు అందరము అండగా నిలిచి ఆదరించండి అని ఉదయగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపా లరెడ్డి పిలుపుని చ్చారు.జలదంకి మండలం రామవరప్పాడు, చింతలపాళెం,గట్టుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్ర చారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమా నులు మేకపాటికి ఘన స్వా గతం పలికారు.పూల వర్షం మధ్య ఆయన ఎన్నికల ప్రచారం సాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇచ్చిన హామిలను ప్రతి ఒక్కటి నేరవేర్చి అందరి గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు.ఈ సారి మరింత మెరుగైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకోవాలన్నది ఆయన దృడ సంకల్పం అని ,కుల,మతాలు,పార్టీలకు అతీతంగా జగనన్న పాలన సాగిన విధం ప్రతి ఒక్కరికి ఎరుకేనన్నారు.అయితే ఈ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గారడీ చేసేందుకు పచ్చ బ్యాచ్ మీ ముందుకు వస్తున్నారు.వారి మాయలో పడవద్దనీ ఆయన పిలుపునిచ్చారు.తెలుగుదేశం అభ్యర్థులు ఒకరు అమెరికా ,మరోకరు విదేశాల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఉంటారు.ఎన్నికల అనంతరం పత్తా లేకుండా పోతారు.కావున గుర్తించాలనీ కోరారు.మా ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి నిత్యం జనాల్లో ఉండే నాయకుడు ,ఏది అడిగిన వెంటనే చేసి చూపించే మనస్థత్వం కలవారనీ,ఇక నా విషయం అంటారా మీ అందరికి తెలిసిందే ,అందరికి అందుబాటులో ఉండేవాడిని కావున ఈ తేడాను గమనించాలనీ విజ్ఞప్తి చేశారు.జలదంకి మం డలం వైసిపికి కంచుకోట ,ఈ సారి మెజారిటి రెట్టింపు కావాలనీ అన్నారు.ఈ కార్యాక్రమములో మండల పార్టీ కన్వీనర్ పాలవెల్లి మాలకొండారెడ్డి,జెడ్పిటిసి శివలీలమ్మ,జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్ మోహన్‌రెడ్డి,సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి,మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిర మ్మ,నాయకులు రావి ప్రసాద్,పులిమి బాబుల్‌రెడ్డి, గుమ్మళ్ళపాటి సుబ్బారావు,జాజుల మా ల్యాద్రి,అనిల్‌కుమార్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించిన కాకర్ల

ఉదయగిరి,మార్చి25,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని శోభా కాంప్లెక్స్ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దే శం పార్టీ,బిజెపి,జనసేన పార్టీల ఉ మ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ బిజెపి పార్టీల నేతలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గాన్ని ఎ్సీపీ ప్రభుత్వం పట్టించుకున్న ధాఖలాలు లేవని,అభివృద్ధి చేయకుండా ప్రజలు జీవితాలతో చలగాటమాడి నేడు అభివృద్ధి మా కుటుంబానికి కొంతమంది పబ్బంగడుపుకోవడానికి మాట్లాడుతున్నారని,ప్రజల ఎవ్వ రూ ఇలాంటి మాటలకు మోసపోవద్దని జరిగిన అభివృద్ధి మీద చర్చకు తాను సిద్ధమని,తమ ప్రభుత్వంలో అభివృద్ధి కోసం చర్చకు రావాలని సవాల్ విసిరారు.తెలుగుదేశం పార్టీ బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిని ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.ప్రజల జీవన విధానాలు మెరుగు పడే విధంగా ఖచ్చితమైన ప్రణాళికలు రచించామని,గత రెండు సంవత్స రాలుగా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండి వారి స్థితిగతులమీద అవగాహన కలిగి ఉన్నానని అన్నారు.కొంతమంది ప్రచారం చేస్తున్నట్లు నేను ఎన్నారైనీ,ఎలక్షన్ల తర్వాత అమెరికీ వెళ్తున్నానని,అలాంటి వారికి నేను ఒక్కటే చెబుతున్నావింజమూరులో నాకు సొంత ఇల్లు ఉంది,మా అమ్మ,నాన్న నెల్లూరులోనే ఉంటారు మా కుటుంబం ప్రజలకోసమే ఇక్కడ ఉన్నామన్నా రు.తమపార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాను ముందు నవడవానికి సిద్ధంగా ఉన్నానని,కష్టతరమైన నన్ను దాటుకుని కార్యకర్తల వద్దకు వెళ్లాల ని,ఉదయగిరికి దుర్గం కొండ ఎలా ఉందో అలాకార్యకర్తలకు అండగా వారి ముందు నేను నిలబడ తానన్నారు.ప్రజలకు సేవ చేయాలని వచ్చాను,తనకు ఎలాంటి వేరే ఆలోచనలు లేవని, ఉదయగిరి నియోజకవర్గంలోఅభివృద్ధి మాత్రమే తనముందు ఉన్న లక్ష్యమని అన్నారు. మండల కన్వీనర్ చింతనబో యిన బయన్న యాదవ్,బిజెపి నాయకులు భరత్,మన్నేటి వెంక టరెడ్డి,తుమ్మల కిరణ్ పాల్గొన్నారు.

విలువలతో కూడిన రాజకీయ చేయాలి

కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త : వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టీడీపీ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిలో నిరాశ, నిస్పృహలు అమలుకుని వ్యక్తి గత దూషణలకు దిగడం నల్లపరెడ్డి కుటుంబానికి తగదని పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న గుర్రం రామయ్య కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతుల జీవితం తెరచిన పుస్తకం లాంటిదని, జిల్లాలో వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివన్నారు. అటువంటి మంచి వ్యక్తులపై ఇష్టానుసారంగా పత్రికల్లో రాయలేని భాషలు మాట్లాడడం కోవూరు ఎమ్మెల్యేకు తగదన్నారు. ఆ పార్టీలో ఉన్నంత కాలం ఆది దంపతులుగా, దయార్థ హృదయులుగా ఉన్న వేమిరెడ్డి దంపతులు పార్టీ మారగానే వారు చెడ్డవారు అయిపోతారా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. వ్యాపారాలు చేసుకుంటూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న వేమిరెడ్డి దంపతులపై వ్యక్తిగత దంపతులపై వ్యక్తిగత దూషణలకు దిగడం ఆ ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల కారణంగా ప్రతిపక్ష పార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. మరలా అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా రానున్న ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, ఎంపీగా ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ తాము ప్రత్యక్ష రాజకీయాలకు కొత్తగా వచ్చామని, సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక కార్యాలయం ప్రారంభించి అక్కడికి వచ్చి కూడా ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఐకమత్యంగా ఉండి విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. వివాదరహిత అవినీతి రహిత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆమె ముకుళిత హస్తాలతో వివరించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి,శ్రీనివాసులు, రాఘవేంద్ర, రాజేశ్వరి,సుబ్బారావు, కాసా శ్రీనివాసులు,రఘురామయ్య,చక్రవర్తి నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

అవినీతి రహిత పాలనకు ప్రత్యేక దృష్టి

కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో అవినీతి రహిత అభివృద్ధి పాలన అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. కోవూరులోని కాపువీధి ప్రాంతంలో సోమవారం వైసీపీ నాయకులు, శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానం చైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కాటం రెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. వీరందరినీ ప్రశాంతిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నియోజకవర్గ ఆడపడుచును అని , తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చామని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతామే తప్ప ఇబ్బందులు పడే కార్యక్రమాలను తాము ఎప్పుడూ చేయలేదన్నారు. ఈ రోజు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున వైసీపీకి గుడ్‌బై చెప్పి తమపై, తమ పార్టీపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని, అటువంటి వారిని ప్రజలు ఎప్పుడూ గురునత పెట్టుకుంటారన్నారు. రానున్న రోజుల్లో వీరిరువురు విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించారు. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ జొన్నవాడ దేవస్థాన చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నేతలు ఇంతా మల్లారెడ్డి, బాల రవి, సుధాకర్, వెంకటేశ్వర్లు, అశో కరెడ్డి, సాధిక్, ఫిరోజ్ ఖాన్, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, నాటకరాణి వెంకట్, కోడూరు కమలాకర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు,నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

వైయస్సార్సీపీలో 100 కుటుంబాలు చేరిక



నెల్లూరు రూరల్,మార్చి 25,ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికల ప్రవాహం కొనసాగుతూనే ఉంది.నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కనపర్తిపాడు గ్రామం నుంచి దాసరి రాజేష్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైరార్టీ వర్గానికి చెందిన 100 కుటుంబాలు సోమవారం అభ్యర్థి విజయసాయిరెడ్డి కార్యాలయంలో వైయస్సార్సీ పిలో చేరారు.ఈ మేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్సీపి ప్రభుత్వం కులాలు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సంక్షేమం,సంతోషం లక్ష్యంగా 5 సంవత్సరాల పాటు సుపరిపాలన అందించిందన్నారు.మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం ,పెన్షన్ కానుక,ఇతర అనేక పథకాలు ద్వారా ఆర్థిక సహకారం అందించారన్నారు.త్వరలో వైయస్సార్సీపి మేనిఫెస్టో విడుదల కానుందని,గతం కన్నా మెరుగైన పరిపాలన అందించేందుకు సిద్ధమవుతున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని,ఈ చేరికల ఎన్నికల ఫలితాలపై విశేషంగా ప్రభావం చూపుతాయని,వైయస్సార్సీపి విజయానికి పెద్ద ఎత్తున దోహదపడతాయని అన్నారు.అంతకు ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైయస్సార్సీపీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా తమ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే మా ధ్యేయం

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం కోవూరు నియోజకవర్గ అభివృద్ధే మా ధ్యేయంగా పనిచే స్తామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు అన్నారు. సోమవారం కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు నుంచి వీపీఆర్ దంపతుల తొలి ఎన్నికల ప్రచారం వి ఫర్ విక్టరీ అన్నట్లుగా దిగ్విజయంగా సాగింది. విడవలూరు వారికి జనం జేజేలు పలుకుతూ అడుగడునా నీరాజనాలు పడుతూ అపూర్వ ఘన స్వాగతం పలికారు. వీపీఆర్‌ల రాకతో విడవలూరులో పండగ వాతావరణం నెలకొంది అని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య వేమిరెడ్డిలు ప్రచార రథం ఎక్కారు. దారి పొడవునా ఎటుచూసినా పసుపు పూలవర్షం కురిసింది. తొలుత స్థానిక అంకమ్మ ఆలయాన్ని సందర్శించిన వారు ఆ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విడవలూరులో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార వేదికని చేరుకున్నారు. పలువురు నేతలు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు ఆడపడుచుమా మీ ముందుకు వస్తున్నానని, పవిత్రమైన మీ ఓటు వేసిఇ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆ మె అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. మంచి చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా, ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని, మాటల్లో చెప్పమని చేతల్లో చూపిస్తామన్నారు. మంచి చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చామని, అవినీతిరహిత, వివాద స్పదరహిత కోవూరుని ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ ఉత్సాహం చూస్తూంటే మా గెలుపు ఖాయమని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను నెల్లూరు ఎంపీగా, నా సతీమణిని కోవూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన అభ్యర్థించాడు. ఈ ప్రచారంలో టీడీపీ సీనియర్ నాయకుడు పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, మందపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ కార్యదర్శి దాసరి ప్రసాద్, జనసేన మండల కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కాటంరెడ్డితో విజయసాయిరెడ్డి చర్చలు

అల్లూరు, మార్చి 25 ప్రభాతవార్త మాజీ శాసనస భ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని అల్లూరులోని ఆయన నివాసంలో వైసిపి రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి సోమవారం కలిశారు. విష్ణువర్ధన్‌రెడ్డితో రాజకీ య అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అధికార పార్టీ వైసిపికి జరగబోయే ఎన్నికలలో సహకరించమని విజయసాయిరెడ్డి మాజీ శాసనస భ్యులు విష్ణువర్ధన్‌రెడ్డితో, ఆయన అనుచరులతో దాదాపు ఒకటిన్నర గంట పాటు చర్చలు జరిపారు. చర్చల అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఎంపిగా తాను పోటీ చేస్తున్నానని సహక రించాలని విష్ణువర్ధన్‌రెడ్డిని కోరానన్నారు. రాబోయే ఎన్నికలలో తానే పోటీ చేస్తున్నానని విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి సుదీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన విష్ణువర్ధన్‌రెడ్డికి తగిన ప్రాధాన్యత ఇచ్చేలా విజ్ఞప్తి చేస్తానని తెలిపారు.విష్ణువర్ధన్‌రెడ్డిని స్వయంగా తానే సియం దగ్గరకు తీసుకెళ్తానని తెలిపారు. మలివిడత చర్చలలో పూర్తి సమాచారం అందజే స్తామని తెలిపారు. విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు గోసల గోపాలరెడ్డి, వడ్డమనాబ్రహ్మారెడ్డి, అనుమాలశెట్టి శివ, బాలకృష్ణంరాజు, వందల సంఖ్యలో విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు పాల్గొన్నారు. కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో విజయసాయిరెడ్డి చర్చలు జరప డంతో రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశమైంది.

ఆర్యవైశ్యుల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా !

కావలి, మార్చి 25 ప్రభాతవార్త ఆర్యవైశ్యుల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, వారి వ్యాపార సంస్థలకు కాపలాదారుడుగా వ్యవహరిస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తానని కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చారు. కావలి బృందావనం కళ్యాణమండపంలో ఆర్యవైశ్యులతో కావ్య కృష్ణారెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యులకు ఎన్నో బెదిరింపులు అధికార పార్టీ నుండి వచ్చినా వాటిని లెక్కచేయకుండా తనకు ఘనస్వాగతం పలకడం మరిచిపోలేనిదన్నారు. వ్యాపారపరంగా వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులు, అధికారుల వేధింపులు తనకు తెలుసునన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వ్యాపారస్తులకు అన్ని విధాల అండగా వుంటానని తెలిపారు. కావలి ప్రాంతంలో విద్యకు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి పెద్దపీట వేశారన్నారు. ఈ నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ ఆర్యవైశ్యులు ఆదుకుంటున్నారన్నారు. కావలి పట్టణంలో వస్త్ర వ్యాపారానికి గుర్తింపు తెచ్చిన ఘనత ఆర్యవైశ్యుల దేన్నారు. వస్త్ర రంగంలో కావలిని రెండో ముంబాయిగా తీర్చిదిద్దారన్నారు. తమ సంస్థల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ఆర్యవైశ్యుల కుల దేవత వాసవీ మాత గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన చేసిన ప్రసంగం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ పరిచయ వేదిక జరగకూడదని ఎన్ని ఇబ్బందులు సృష్టించారో వైశ్యులు ఆలోచించాలన్నారు. ఒక్క కేసు కూడా లేని నన్ను రౌడీ అని ఎమ్మెల్యే విష ప్రచారం చేయిస్తున్నారన్నారు. రాజకీయాలలో ఎలాంటి మచ్చ వుండకూడదన్న భావనతో వ్యాపారాలను సైతం వదిలిపెట్టి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. బెల్లం అమ్మితే జైలుకు పంపే వ్యవస్థను మారుస్తానన్నారు. బంగారం కొట్టేసిన దొంగలను పట్టుకోకుండా వ్యాపారస్తులపై పోలీసులు జులుం ప్రదర్శించడాన్ని అడ్డుకుంటానన్నారు. ఎమ్మెల్యే అంటే ప్రజలకు జవాబుదారితనంగా వుండాలన్నారు. 42 సంవత్సరాలుగా మీతో కలిసి నడుస్తున్న నేను ఎక్కడా పొరపాటున కూడా తప్పు చేయలేదన్నారు. ఉత్సవాలు, తిరునాళ్ళ పేరుతో డాక్టర్ల దగ్గర, వ్యాపారస్తుల దగ్గర చందాలు వసూలు చేసే రకం తనది కాదన్నారు. కరోనా సమయంలో దాతలు ఇచ్చి లక్షల రూపాయల చెక్కులు, విరాళాలు ఏమయ్యాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. కావలిని అన్ని కోణాలలో దోపిడీ చేసి అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మనకు అవసరమా ఒక్క సారి ఆలోచించాలన్నారు. తండ్రికి అసరాగా అరకపట్టి దున్నుతూ పిజి వరకు చదువుకున్నానన్నారు. రైతులా వ్యాపారస్తుల కష్టం తనకు తెలుసునన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు శంఖుస్థాపన చేసిన ఎయిర్‌పోర్టు, ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టులతో కావలి అభివృద్ధి జరుగుతుందన్నారు. కావలిని అభివృద్ధి చేసేందుకు ఎన్నో ప్రణాళికలు తన దగ్గర వున్నాయన్నారు. అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఇప్పటికి ఎంతో మందికి ఓట్లు వేశారని, తనకు ఒక్కసారి ఓటు వేసి గెలిపిస్తే తన పాలన ఎలా వుంటుందో ప్రజలకు చూపిస్తాన్నారు. ప్రశాంత వాతావరణంలో కావలి పయనించేలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ తంగుటూరి రామకృష్ణ, బిజెపి రాష్ట్ర నేత కందుకూరు వెంకట సత్యనారాయణ, డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ రామస్వామి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, వైశ్య వ్యాపార నేతలు తిరివీధి ప్ర

కావ్య కృష్ణారెడ్డి కావలి ప్రజలు నీ తాట పీకుతారు

కావలి, మార్చి 25 ప్రభాతవార్త : టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇది అన్నారం కాదని, రానున్న ఎన్నికలలో కావలి ప్రజలు ఆయన తాట పీకుతారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో సోమవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.టిడిపి, జనసేన, బిజెపి కావలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిపై రెచ్చిపోతూ విమర్శనాస్త్రాలు సంధించారు. కావలి పౌరుషానికి గడ్డ అన్నారు. కావ్య తాటాకు చప్పుళ్లకు కావలి ప్రజలు భయపడరన్నారు. నీ గూండాయిజం, రౌడీయిజం సాగదన్నారు. ఇది అన్నారం గ్రామం కాదన్నారు. అన్నవరంలో ప్రజలను బెదిరించినట్లు ఇక్కడ బెదిరించాలంటే కుదరదన్నారు. అన్నారం క్వారీలో భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. నీ బాగోతం కావలి ప్రజలందరికి తెలుసునన్నారు. వైట్ ప్యాంట్, వైట్ చొక్కా వేసుకోవడం కాదని నీ వెనుక ఎన్ని అవినీతి మరకలు వున్నాయో తెలుసుకోవాలన్నారు. ఏడు ఎకరాల భూమి లీజుకు తీసుకుని అక్కడ పెట్రోలు బంకు పెట్టి, లారీల పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడ ప్రెషర్ ఏర్పాటు చేసి వంద ఎకరాలలో కంకర తవ్వావని అవినీతికి పాల్పడ్డావని హెచ్చరికలు చేశారు. నా మీద ఎటువంటి కేసులు లేవన్నారు. అవినీతి లేదన్నారు. త్వరలో కావ్య అవినీతి బాగోతం, ఆయన తవ్విన వంద ఎకరాల మైనింగ్‌కు సంబంధించిన బాగోతాలు మీడియాకు అందజేస్తానన్నారు. విద్యుత్ అధికారుల వద్ద ఈయన ఏ మేరకు విద్యుత్ వాడాడో అన్న వివరాలు సేకరించామన్నారు. కావలి ప్రజలు తగిన బుద్దిచెబుతారని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరికలు చేశారు.

అల్లూరులో ప్రచారం చేపట్టిన బీద గిరిధర్

అల్లూరు, మార్చి 25 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరుపేట, చవటపాళెం, కొండయ్యగుంట, చాకిరేవుగుంట ప్రాంతాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని చేపట్టారు. ముందుగా శివాలయం వీధిలో ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. సైకో ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాటి శ్రీనివాసులురెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, తిరివీధి అనురాధ, చెంతాటి రాజశేఖర్‌బాబు, అలగర రమణయ్య, ఏగూరు శ్రీనివాసులు, కావలి వెంకయ్య, నజీర్‌బాషా, ఉసురుపాటి వెంకట రమణయ్య, అల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

వైసిపిలో చేరిన 36వ వార్డు యువకులు



కావలి, మార్చి 25 ప్రభాతవార్త : కావలి పట్టణ 36వ వార్డుకు చెందిన యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి వైసిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాపకుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం 36వ వార్డు యువకులు కావలి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమాది అశోక్, ఏటగిరి కామయ్య, జయంపు ఉదయ్, కొండా శశి, కమల్, గెండి లోకేష్, తాళ్ల చందు, తదితరులు పార్టీలో చేరారు. ఈ యువకులు ఎమ్మెల్యేతో పలు విషయాలు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కుందుర్తి శ్రీనివాసులు, నాయబ్ రసూల్, పరును మాల్యాద్రి, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, జంపాని రాఘవులు, జవంగుల మహేష్, కనమర్లపూడి వెంకట నారాయణ, అన్నపూర్ణ శ్రీను, ఈతముక్కల చందు, ఏగూరి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందును అందజేసిన కేతా

ఆత్మకూరు,మార్చి25,ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు అందజేశారు. పట్టణంలోని రహమతీయ మసీద్‌లోని 230మంది ముస్లింలకు ఇఫ్తార్‌విందును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తితో ఉపవాసదీక్షలను చేస్తుంటారని , ఉపవాసదీక్షలు ఉన్నవారికి ఇలా ఇఫ్తార్‌విందును అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లిం సోదరులు ఇదే విధంగా పూర్తిచేసి రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

వైకాపాను గెలిపించండి

మనుబోలు, మార్చి 25, ప్రభాతవార్త : చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలి.. మాట తప్పిన చంద్రబాబునాయుడు కావాలా అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొలనకుదురు, కట్టువపల్లి గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రసంగించారు. స్థానికేతరుడు అయిన సోమిరెడ్డి నన్ను గెలిపించాలని గ్రామాలకు వచ్చి అడుగుతున్నాడని, ఎట్టి పరిస్థితుల్లో సోమిరెడ్డిని గెలిపించవచ్చని, సోమిరెడ్డి ముసలి కన్నీరు చూసి మోసపోవద్దని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆయనది అసలు మన నియోజకవర్గం కాదని, అల్లీపురం రెడ్డి అని విమర్శించారు. తాను కరోనా సమయంలో రూ.3కోట్లు బియ్యం, నూనె పంపిణీ చేశానని, రంజాన్‌కు పండుగ సామానులు ఇచ్చానని మంత్రి తెలిపారు. అదే సమయంలో సోమిరెడ్డి తనకు కరోనా అంటుకుంటుందని, పట్టించుకోకుండా వెళ్ళిపోయాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన ప్రతి హామీని నెరవేర్చారని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు .2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పొత్తుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కొలనకుదురు, హరిజనవాడ, కట్టువపల్లిలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా బాణసంచా శబ్దాలు, తీన్మార్‌లతో అడుగడుగునా కాకాణి అపూర్వ స్వాగతం లభించింది. కట్టువపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించగా అక్కడ జరిగిన సభలో వైకాపా నేత చేగువేరాఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ మాట్లాడుతూ సర్వేపల్లి గడ్డ కాకాణి అడ్డా అని కితాబునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల మనిషి కాకాణిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కట్టువపల్లి గ్రామంలో క్రేన్ సహాయంతో గుండాల ఆదినారాయణ గజమాల వేయడం ఈ ప్రాంతంలో హైలెట్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, వైకాపా నాయకుడు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రవీంద్రరెడ్డి, వై.మల్లికార్జునరెడ్డి, శశిరెడ్డి, సూరపనేని కిషోర్‌నాయుడు, జెట్టి సురేంద్రరెడ్డి, ఆవుల వెంకటరమణయ్య, వైకాపా నాయకులు కోదూరు విజిలరెడ్డి, కసిరెడ్డి ధనుంజయ్‌రెడ్డి, ఎల్‌ఎన్‌టీ మధురెడ్డి, కత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పోతిరెడ్డి వెంకటరమణారెడ్డి, పి.సురేష్, పి.మనోహర్‌రెడ్డి, బత్తల శ్రీనివాసులురెడ్డి, వెలుగు వెంకయ్య, సన్నారెడ్డి జానకి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ గుండాల చందన, ప్రదీప్, రమణయ్య, పి.రవి, పి.వెంకటరమణయ్య, చిరంజీవి, పోచారెడ్డి అశోక్‌రెడ్డి, మైలారం నరిసింహులు, సాయి, గోను గోవర్ధన్, ఉపతాటి అయ్యప్ప, రమణయ్య,

కేజ్రీవాల్ అరెస్టు రాజ్యాంగ విరుద్ధం

సైదాపురం, మార్చి 25, ప్రభాతవార్త : ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను రాజ్యాంగ విరుద్ధంగా నరేంద్ర మోదీ అరెస్టు చేయించి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎంబీ రాజు తెలిపారు. సైదాపురం లోని పార్టీ కార్యాలయంలో సోమవా రం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమితో కలిసి ఎన్నికల ప్రచారానికి కేజ్రీవాల్‌ను వెళ్ళనీయకుండా ఆపే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కృష్ణయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరేడు రైతుల విద్యుత్ సమస్యను పరిష్కరించిన బుర్రా మధున్న

ఉలవపాడు, మార్చి 25, ప్రభాతవార్త : కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన కరేడు గ్రామ రైతుల విద్యుత్ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన సందర్భంగా కరేడు గ్రామ రైతులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌ని కలిసి ధన్యవాదాలు చెప్పారు. ధన్యవాదాలు తెలిపిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ దుగ్గుమాటి సీతారెడ్డి, చిట్టా సుబ్బారెడ్డి, తాతిరెడ్డి, ద్వారం లక్ష్మీ నారాయణరెడ్డి, చిట్టా శ్రీనివాసులురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అశోది కృష్ణారెడ్డి, రంగని బ్రహ్మారెడ్డి, చిట్టా మహీధర్‌రెడ్డి, కరేటి కోటేశ్వరరావు, పీత రామకృష్ణ, కొట్టే మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు సహాయక కేంద్రాల ఏర్పాటు

ఉలవపాడు, మార్చి 25, ప్రభాతవార్త :భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నత ప్రాంతాల్లో ఓటరు సహాయక కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఈ విషయమై సెక్టోరల్ ఆఫీసర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉలవపాడు మండలం కరేడు గ్రామంలోని పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విద్యాధరితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించామని, వేసవి కాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపులు ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సెక్టోరల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని ఏర్పాట్లు ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. పోలీసు చెక్ పోస్టు తనిఖీ ఉలవపాడు సమీపంలోని జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టును కలెక్టర్ పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర సామాగ్రి తరలించే వాహనాలపై నిఘా ఉంచి సీజ్ చేయాలని సూచించారు.

ప్రభుత్వ బ్రాందీ షాపులో దొంగతనం

కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త : ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు పడి షాపు తాళాలు పగలకొట్టి షాపులో ఉన్న లాకర్‌ను అపహరించుకుపోయారు. ఈ సంఘటన కోవూరు పట్టణంలో సోమవారం పెద్ద చర్చనీయాంశమైంది. ఇటీవల కాలంలో జిల్లాలో వరుసగా మద్యం షాపుల్లో ఆదివారం రాత్రే చోరీలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో సంగం, నెల్లూరు, ప్రస్తుతం కోవూరు ప్రాంతంలో ఆదివారమే మద్యం దుకాణాల్లో చోరీలు జరగడం గమనార్హం. కోవూరులోని తాలూకా ఆఫీస్ సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ మద్యం దుకాణంలో గత రెండు రోజులుగా బ్యాంకులకు సెలవు కావడంతో వచ్చిన నగదు 8.70 లక్షలను షాపులో ఉన్న లాకర్‌లో మద్యం షాపు ఉద్యోగులు భద్రపరిచారు. యథావిధిగా సోమవారం షాపుకు వచ్చే సరికి షాపు తాళాలు పగలగొట్టి ఉన్నాయి. వెంటనే ఈ సమాచారాన్ని ఎక్సైజ్ ఉన్నతాధికారులు, కోవూరు పోలీసుల దృష్టికి ఉద్యోగులు తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న ట్రైనీ డీఎస్పీ హేమలత, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా తాళాలు పగలకొట్టిన నిందితులు షాపులో ఉన్న సీసీ కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను సైతం అపహరించుకుపోయారు. దీంతో పాటు సుమారు 8 వేలు పైగా విలువ చేసే మద్యం సీసాల బాక్సును కూడ అపహరించుకుపోయారు. సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్, క్లూస్ టీం అధికారులు మద్యం షాపులో నిశిత తనిఖీలు చేపట్టారు. మొత్తం మద్యం షాపులో స్టాక్ వివరాలు ఏయే బ్రాండ్ ఎంత మొత్తంలో ఉంది అనే విషయాలను కూడా వీరు పరిశీలన చేపట్టడం గమనార్హం. ప్రతి మద్యం షాపు ముందు రాత్రి వేళల్లో నైట్ వాచ్‌మెన్ కాపలా ఉంటారు. కాపలా ఉన్నా కూడా ప్రభుత్వ మద్యం షాపుల్లో దొంగతనాలు జరగడం గమనార్హం. ఈ మేరకు ఈ మద్యం షాపులో రాత్రి వేళల్లో విధులు నిర్వహించిన నైట్ వాచ్‌మెన్‌ను సేల్స్‌మెన్‌లను కూడా కోవూరు పోలీసులు నిశిత విచారణ చేపట్టారు. మొత్తం మీద ప్రభుత్వ మద్యం షాపులో చోరీ కోవూరులో చర్చనీయాంశంగా మారింది.

ఘనంగా అయ్యప్ప జన్మదిన నక్షత్ర పూజలు

కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో మాఘమాస సోమవారం అయ్యప్ప జన్మదిన నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఈ ప్రాంగణం అయ్యప్పల శరణఘోష మద్య మారుమోగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు అలంకరణలు భాక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి

కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త :కోవూరులోని హాల్ వీధి, పచ్చిపాల వీధి ప్రాంతాల్లో సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ రానున్న ఎన్నికల్లో. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి విజయాన్ని ఆ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం అమలువుతున్న పథకాలు తిరిగి మళ్లీ రావాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఇవి అమలవుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నిత్యం ప్రజల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే సింగిల్‌గా. సింహంలా వస్తారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని, ఈ విషయాన్ని ఇప్పటికే ప్రజలు తీర్మానించారన్నారు.ముఖ్యంగా గ్రామాల్లో సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలమండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వైసీపీ నేతలు విజయరెడ్డి, కోవూరు ప్రచార విభాగం అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి వెంకటరమణారెడ్డి, శివకోటారెడ్డి, సురేష్,ో ప్రచివాలయ కన్వీనర్ ప్రసాద్,్, తదితరులు ఉన్నారు.

దేశంలో జోష్ నింపిన ప్రజా ఆశీర్వాద సభ

కోవూరు మార్చి 25 ప్రభాతవార్త : తాము సామాజిక సేవ మరింతగా చేసేందుకే ప్రత్యేక్ష రాజకీయాలలోకి రావడం జరిగిందని దానిని చూసి ఓర్వలేక కొంతమంది తమపై ధనవంతులు...ధనవంతులు... అంటు లేని పోని యాగి చేస్తున్నారని,ఎంతమంది ధనవంతులు ఉన్నా మంచి మనస్సు లేకపోతే అది వృదాయేనని నెల్లూరు పార్లమెంట్ టిడిపి సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కున్నారు.కోవూరులోని జాతీయ రహదారి సమీపంలో సోమవారం రాత్రి జనసేన,టిడిపి.,బిజెపి పార్టీల ప్రజా ఆశీర్వద సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అవినీతి రహిత అభివృద్ధి చేసేందుకే తాము ఈ రాజకీయాలలోకి రావడం జరిందని దానిని చూసి తట్టుకోలేక కొంతమంది తమపై దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిని ఆ దేవుడికే వదిలివేశానని అన్నారు. రానున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడు తనను,కోవూరు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రశాంతిరెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి పీటం ఎక్కించేందుకు ప్రతి ఒక్కరు శ్రమించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారానికి నియోజవర్గంలోని ప్రతి మండలంలో ఒక ప్రత్యేక ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నామని దానిని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.తమ దగ్గరకు ప్రజలు ఏ సమయంలో నైనా రావచ్చునని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు.కోవూరు దేశం అభ్యర్థి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు తమపై లేని మాటలు అంటున్నవారిని ఆభగవంతుడికే వదలి వేశామని నియోజకవర్గంలో అవినీతి రహిత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే తాము రాజకీయాలలోకి వచ్చామని అన్నారు.ఈ సభలో ప్రజా స్పందన చూస్తుంటే తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వాకాటి నారాయణరెడ్డి,బిజెపి నేత సురేంద్రరెడ్డి,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి,జాతీయ అధికారప్రతినిధి దినేష్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు బోదాటి రాధయ్య,కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి తదితరులు ప్రసగించారు.ఈకార్యక్రమంలో జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి,మున్వీర్‌బాషా,అల్తాప్ నియోజకవర్గంలోని 5 మండలాల నుండి బిజెపి,జనసేన,టిడిపి నాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైయ్యారు.సభ విజయవంతం కావడంతో దేశం నేతలలో జోష్ నింపింది

ఉలవపాడు మండల వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఉలవపాడు ,మార్చి 25, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఉలవపాడు మండల వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఉలవపాడు వైఎస్సార్ విగ్రహం ఎదురుగా ఉన్న ఓగుబోయిన రామ బ్రహ్మయ్య కాంప్లెక్స్ పైన ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, మాజీ జడ్పీటీసీ కోటి కోటిలింగం, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు, గుమ్మడికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమపథకాలకు అపూర్వ స్పందన

బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త : జగనన్న సంక్షేమపథకాలకు అపూర్వస్పందన లభిస్తుందని కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ తెలిపారు.గత 5 రోజుల నుండి ఆమె వార్డులో ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమపథకాలను ఆమె ప్రజలకు వివరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎక్కడికి వెళ్లినా ప్రజ లు జగనన్న సంక్షేమపథకాలపై అపూర్వ స్పందన చూపిస్తున్నారని అన్నారు. ఈ సంక్షేమపథకాలు కొనసా గాలంటే ఎంపిగా విజయసాయిరెడ్డిని,కోవూరు శాసనస భ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైసిపి కార్యకర్తలున్నారు.

కావలి బాష్యం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కావలి, మార్చి 25 ప్రభాతవార్త : కావలి పట్టణం గాయత్రినగర్‌లోని బాష్యం పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో యుకేజీ, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్‌సింగ్ మాట్లాడారు. పాఠశాల స్థాపించి 30 సంవత్సరాలు దాటిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థి జీవితంలో ఒక్కొక్క దశ చాలా ముఖ్యమన్నారు. తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివాలని కోరారు. మీపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను సాకారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ హెచ్‌యం మానస, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి..నారాయణని గెలిపించండి

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో టీడీపీ నగర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారాయణని గెలిపిం చుకోవాల్

దివ్యాంగురాలికి స్వయం ఉపాధి కల్పించిన బచ్చు వీరాస్వామి

కావలి రూరల్, మార్చి 25 ప్రభాతవార్త: కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో దివ్యాంగురాలు సృజన స్వయం ఉపాధికి ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ సభ్యులు బచ్చు వీరాస్వామి సహకారంతో సోమవారం కుట్టుమిషన్ అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యం.అజిత్ బాబు మాట్లాడుతూ బచ్చు వీరాస్వామి గతంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక మంది మహిళలకు ఉచితంగా మగ్గం కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ తీసుకున్న వారిలో దివ్యాంగురాలైన సృజనకు స్వయం ఉపాధి కల్పిస్తానని బచ్చు వీరాస్వామి గతంలో హామీ ఇచ్చారన్నారు. ఈ రోజు సృజనకు కుట్టుమిషన్ ఆయన అందజేయడం సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా బచ్చు వీరాస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. దివ్యాం గురా లు సృజన మాట్లాడుతూ తనకు సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ నేర్పిం చడమే కాకుండా స్వయం ఉపాధికి కుట్టుమి షన్‌ను అందజేసిన బచ్చు వీరాస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమకు ఈ అవకాశాన్ని కల్పించిన సంయుక్త సేవా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు షేక్ ఖాదర్‌బాషా, చంద్రశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ శంఖుస్థాపన మహోత్సవం

మర్రిపాడు, మార్చి25 ,ప్రభాతవార్త : మర్రిపాడు మండల పరిధిలోని రాజుపాళెంలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వ రస్వామి దేవస్థాన పునఃనిర్మాణానికి శంఖుస్థాపన మహోత్స వ కార్యక్రమాన్ని నేడు ఎంతో ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ రకాల హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి కలశస్థాపన చేశారు. ఈ మహోతసవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడుని కలిసిన కావ్య క్రిష్ణారెడ్డి

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి, నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆయనకి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించాడు. బీజేపీతో పొత్తులో భాగంగా ఆయనని కలిసి, కావలి నియోజకవర్గంలో నా గెలుపుకి మీ వంతు సహాయ సహకారాలు అందచేయాలని కోరాడు. అందుకు వంశీధర్‌రెడ్డి మీ గెలుపుకు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపాడు.

టీడీపీలో చేరిన వల్లెపు రమేష్

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజను వడ్డిపాళెంకి చెందిన వల్లెపు రమేష్, మల్లి సుధ వారి స్నేహితులు, సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రఘు, కూకటి హరిబాబు, యానాదయ్య, జమీర్, విగ్నేశ్వరరావు, విజయ్‌రెడ్డి, నాగేశ్వరరావు, మల్లి సుబ్బరాయుడు, విజయమ్మ, వెంకటలక్ష్మి, అశోక్, ఏ అజయ్, ఏ సురేష్, రాజేష్, డిల్లీబాబు, రాముడు, లక్ష్మణుడు, సుబ్బారావు, వంశీ, కే వేణు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కొండాపురం మండల వైసీపీ నేతలు

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : కొండాపురం మండలం, తుళ్ళిబల్లి, కలుగోలు గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నేతలను, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీల ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికి టీడీపీ కండువాలను కప్పి సాదరంగా వీపిఆర్ పార్టీలోకి ఆహ్వానించాడు.

ఎన్‌డిఎ కూటమికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మద్ధతు



వింజమూరు, మార్చి25,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి మద్ధతు తెలుపుతుందని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. మాదిగల సంక్షేమంపై ప్రభుత్వ రంగ సంస్థల్లో మాదిగల వాటా కోరుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగతో ఎంఎస్‌పి అధ్యక్షుడు అంబేద్కర్ మాదిగ కలిశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించిన తర్వాత మాదిగల ముఖ్యమైన డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కోరామన్నారు.

విజమూరులో హోలీ సంబరాలు

వింజమూరు,మార్చి25,ప్రభాతవార్త : వింజమూరులో సోమవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజస్థాన్ నుండి వింజమూరు లో స్థిరపడిన రాజస్థానీలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్ళ శత్రువులను కూడా హోలీ మిత్రులుగా మారుస్తుదన్నారు. హోళిక అనే శక్తి దానిలోని రాక్షసత్వాన్ని అణచివేసి ప్రశాంతతను మేలుకొలిపే శక్తిగా జరుపుకున్నారు. ఈ సంబరాలను పట్టణంలోని పలువురు యువకులు, విద్యార్థులు, చిన్నారులు ఈ సంబరాలను జరుపుకున్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ చేసిన కాకి శ్రీనివాసులు

నెల్లూరు టౌన్, మార్చి 25, ప్రభాతవార్త : తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మైనార్టీ, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు పేద వర్గాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ భవన్‌లో సోమవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కటిచేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పందింటి సుబ్బయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దళిత ఉద్యమాలకు కాకి శ్రీనివాసులు అందజేస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణతో పాటు అనేక ఉద్యమంతో కాకి శ్రీనివాసులు చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. అనంతరం కాకి శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదిగా, దళిత ఉద్యమ నేతగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి పరిరక్షణ కోసం తన శక్తివంచన లేకుండా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదరావు, బీజేపీ కార్యదర్శి బరె శ్రీనివాసులు, మాతంగి కృష్ణ, జాలాది శ్రీనివాసులు, కన్యకేశ్వరరావు, విజయ్‌కుమార్, రియాజ్, రఘు, చిన్నయ్య, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేకపాటి అభినవ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జలదంకి,మార్చి 25,ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గ వైసిపి యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం జలదంకిలో ఘనంగా నిర్వహించారు.మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు వాకా మహాదేవరెడ్డి,వాకా శ్రీనివాసరెడ్డి,వాకా మాలకొండారెడ్డి,మైనార్టీ నాయకులు ఎస్‌డి ఖాజారంతుల్లా తదితరులు పాల్గొని కేక్ ను కట్ చేసి ,అందరికి స్వీట్లు పంచిపెట్టారు.యువనాయకుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలనీ ఆకాక్షించారు.యువతను ప్రోత్సహిస్తు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అభినవ్‌రెడ్డి భవిష్యత్తు బంగారుబాటలు కావాలనీ వారు కోరారు.ఈ వేడుకల్లో మాల్యాద్రిరెడ్డి,విభిత్‌కుమార్,కమతం కోటేశ్వరరావు తదితర అభిమానులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపురంలో జనసేన నూతన కార్యాలయం ప్రారంభం

నెల్లూరు,మార్చి25 ప్రభాతవార్త-విద్య :నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం జనార్దన్‌రెడ్డి కాలనీలో జనసేన పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆ పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పాల్గొని రిబ్బన్ కట్‌చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాయకులకు, కార్యకర్తలకు సౌకర్యవంతంగా ఉండేందుకు నూతన కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికలకు కేవలం 45రోజులు మాత్రమే ఉందని తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు పాటుపడతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంతర్, మస్తాన్, శ్రీమంతుల కిషోర్, నాగూరు బాబు, సాయి, జహీర , సాజిద్, అజీమ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

గుర్రప్పడికి ప్రత్యేక పూజలు

వింజమూరు,మార్చి25,ప్రభాతవార్త : వింజమూరులోని నడిమూరు లోని శ్రీగుర్రప్పస్వామి, అంకాలమ్మ, నాగవరపమ్మలకు సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయాన్నే అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని, స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నడిమూరు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యమ్రాలను ఆలయ నిర్వాహకులు గురవారెడ్డి పర్యవేక్షించారు.

ముత్తుకూరు, దువ్వూరుపాళెంల నుంచి 90 కుటుం బాలు టీడీపీలో

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం, దువ్వూరువారిపాళెం గ్రామానికి చెందిన 18 కుటుంబాలు, ముత్తుకూరు టౌన్ బీసీ కాలనీ, బలిజపాళెం నుంచి కొండూరు రవి ఆధ్వర్యంలో 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి, సోమవారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో, సోమిరెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో అన్నం శ్రీనివాసులు, వైసీపీ ఉపసర్పంచ్ వేల్పుల నాగార్జున, భాస్కర్, శ్రీధర్, ఆనంద్, శివ, వెంకయ్య, కార్తీక్, చైతన్య, కుశ్వాల్‌లకు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, పడాల నరసారెడ్డి, కోదండయ్య, ఏకోళ్ళు కోదండయ్య, యల్లంగారి రమణయ్య, ఎల్లయ్య, మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, పలువురు దువ్వూరువారిపాలెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గెలుపు, ఓటమిలపై యువత పాత్ర కీలకం

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : రాజకీయ పార్టీల గెలుపుకి, ఓటములతోపాటు, పోరాటాలకి సైతం విద్యార్థులు, యువత పాత్ర అత్యంత కీలకమని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి 32, 34, 37, 41వ డివిజన్లలోని యువతతో సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీని స్వర్ణాంధ్రాగా మార్చాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నాడు. యువతకి ఉద్యోగాలు రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబుని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నాడు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువతంతా రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని గెలిపించుకోవాలన్నాడు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాతంగి

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, సోమవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి, వీపిఆర్‌కి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించాడు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాకి ప్రసాద్‌రావు, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నగరాభివృద్ధి చేసింది వైసీపీ అనడం విడ్డూరంగా ఉంది

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది తమ వైసీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి చంద్రశేఖర్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ అన్నాడు. సోమవారం నగరంలోని 43వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొని, ఇంటింటికి, ప్రతి దుకాణానికి వెళుతూ టీడీపీ చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ, తాము అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం చేయబోయే అభివృద్ధిని వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నగా వైసీపీలో ఎమ్మెల్సీగా గెలిచిన చంద్రశేఖర్‌రెడ్డి చెపుతున్న కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నాడు. ఏ ప్రభుత్వంలో నగరం అభివృద్ధి జరిగిందో డివిజన్లలోని స్థానికులను అడిగితే చెపుతారన్నాడు. నగరంలో ప్రతి డివిజనులో డ్రైనేజీ సమస్యలు ఉండడంవల్ల నగరమంతా దోమలమయంగా ఉందని నారాయణ తెలిపాడు. చంద్రశేఖర్‌రెడ్డి మాటలతో ప్రజలంతా నవ్వుకుంటున్నారన్నాడు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నెక్లెస్ రోడ్డు, బారాషాహిద్ దర్గా, షాదీ మంజిల్ అన్నీ మేమే అభివృద్ధి చేశామని చెపుతుంటే వినడానికి విడ్డూరంగా ఉందన్నాడు. ప్రజలు ఏమి అమాయకులు కాదని, మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నా డు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా వేస్ట్ అని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలోకి వచ్చింది గౌరవం కోసమేన న్నాడు. డబ్బులు సంపాదించుకునేందుకు వారు రాజకీయాల్లోకి రాలేదన్నాడు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డిని, నగర ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చాడు.

మీ.. అపూర్వ స్పందనకు.. ప్రత్యేక వందనాలు మంత్రి కుమార్తె కాకాణి పూజిత

పొదలకూరు మార్చి 25 ప్రభాతవార్త : పొదలకూరు పట్టణంలో సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముద్దుల కుమార్తె కాకాణి పూజిత తన తండ్రి గెలుపుకోసం ప్రచారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను తెలుసుకున్న నగర ప్రజలు ముఖ్యంగా మహిళలు అపూర్వ స్వాగతం పలికి ఆదరించారు.వారందరితో కలిసి ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాకాణి పూజిత మాట్లాడుతు ప్రజల నుండి వసు ్తన్న స్పందన చూస్తుంటే తన తండ్రి నియోజిక వర్గం కోసం కష్టపడిన సంఘటనలు . సేవలు,గుర్తుకొస్తున్నాయని ఏ ఇంటికి వెళ్ళి తన తండ్రికి ఓటు వేయాలని అడిగితే వారి నుండి వచ్చే సమాధానం ఇంటుంటే కన్నీరు వస్తుందని ఇది తనకెంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని పూజితో భావోద్వేగానికి గురైయ్యారు. తన తండ్రి సేవలను తన తాత సేవలను గుర్తుపెట్టుకున్న ప్రతి ఒక్కరు మేము కనబడగానే చేతులెత్తి దణ్ణం పెడుతున్నారని వీరి అపూర్వ స్పందనకు వందనాలు అంటు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో సర్వేపల్లి నియోజకవర్గంలో తన తండ్రి చేసిన సేవలను ఇప్పుడు వారు గుర్తు చేసి మళ్ళ వారు కృతజ్ఞతలు తెలపడం నిజంగా నాకెంతో ఆనందదాయకంగా ఉందని ఆమె అన్నారు. ప్రాణాలు హరించే కరోనా సమయంలో తన తండ్రి ఏ మాత్రం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా నియోజవకర్గంలో నిరంతరం పర్యటిస్తు కరోనాకి గురైన వారిని ఆదుకుంటు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందిస్తు లాక్‌డౌన్ సమయాలలో కూలినాలీ చేసుకునే వారితోపాటు సమజంలో ప్రతి ఒక్కరు బ్రతికే దానికి వీలు కాని పరిస్థితులలో తన తండ్రి సొంత డబ్బులతో నిత్యవసర సరుకులు అందిస్తు నియోజకవర్గం అంతా తిరుగుతు సేవలు అందించిన ప్రతి ఫలం నేడు తన కళ్ళకు స్పష్టంగా కనబడతుందని ఆమె ఆనందబాష్పాలు రాల్చారు. ప్రజా సేవలో నిరంతరం ఉండే వ్యక్తి ఇంత ఆదరాభిమాలు ఉంటాయని ఉహించలేకపోయానని ఈ ప్రజా స్పందన చూస్తుంటే నాకు ఆశ్చర్యంగా ఉందని అన్నారు. కాలనీలో మహిళలు అమ్మా ! మీరు ఓటు అడగాల్సిన అవసరం లేదామా! మీతండ్రికి రుణపడి వుంటామంటు బదులు సమాదానం వస్తుంటే తన తండ్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మూడోసారి సర్వేపల్లి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుస్తాడని మనోధైర్యం ఏర్పడందని ఆమె గెలుపు దీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా ప్రచారానికి వస్తున్న తనను పట్టణ మహిళలు ఆదరించి అభిమానించినిదానికి కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు.కాకాణి పూజితా వెంట స్థానిక నాయకులు,కాకాణి అభిమానులు పాల్గోన్నారు.

దైవప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలి

మర్రిపాడు,మార్చి25,ప్రభాతవార్త : రంజాన్‌మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవప్రార్థనలతో సామరస్యం, ఆన ందం వెల్లివిరియాలని నెల్లూరుపార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రి పాడు మండలం కృష్ణాపురం బిసికాల నీలోని మసీదులో ఇఫ్తార్‌విందులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులతో కలసి నిర్వహించిన ప్రత్యేక దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈసందర్భంగా క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్‌మాసం విశిష్టత అని పేర్కొ న్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈమాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని తెలియజేశారు. సర్వ మానవాళికి అల్లారక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్‌మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతో కొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఎండత తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పోతిరెడ్డిపాలెంలో ప్రచారం ప్రారంభించిన నలుబోలు

పోతిరెడ్డిపాలెం(కోవూరు,) మార్చి 25 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డిల విజయాన్ని ఆకాంక్షిస్తూ సోమవారం స్థానిక సాలుచింతల సెంటర్ ప్రాంతంలో మండల పార్టీ అధ్యక్షుడు నలుబోలు సుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీవాణిల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనింపజేయడమే కాకుండా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది జీవితంలో వెలుగులు నింపిన ప్రసన్నకుమార్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోవూరు జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు గాజుల సుజిని, మాజీ సభ్యులు సుప్రజ, మండల సేవాదళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున, ఉపసర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు అల్లంరాజా, అపర్ణ, నేతలు భాస్కర్, డి. మధు, మాధవి, సునీత, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఘనంగా శ్రీకోదండరామస్వామి కుంభాబిషేకం వేడుకలు

బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటి మిట్టన కొలువైవున్న శ్రీకోదండరామస్వామి సన్నిధిలో కుంభాభిషేక మహోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఉక్తహోమములు, పంచసూక్త హోమములు, నవకళశస్నపనము,తీర్థ ప్రసాద వినియోగం, సాయింత్రం ఉక్తహోమములు, సర్వదేవతా హోమములు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. కుంభాభిషేక మహోత్సవం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం పట్టణం కాషాయ జెండాల మయం అయింది.ఈకార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గోంటున్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ పరిచయ వేదిక విజయవంతంపై ధన్యవాదాలు

కావలి, మార్చి 25 ప్రభాతవార్త కావలి బృందావనం కళ్యాణమండపంలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డితో ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆత్మీయ పరిచయ వేదిక కార్యక్రమంను విజయవంతం చేసిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామని ఆర్యవైశ్య నేతలు తెలిపారు. సోమవారం ఆర్యవైశ్య నేతలు మాట్లాడారు.పరిచయ వేదిక కార్యక్రమాన్ని భగ్నం చేయాలని ఎన్నో కుట్రలు, కుతంత్రాలు వైసిపిలోని పలువురు చేశారని తెలిపారు. అయినా విజ్ఞత కలిగిన ఆర్యవైశ్య వ్యాపారస్తులు, యువకులు, మహిళలు కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. కావలి పట్టణ ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికలలో కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు.

వైభవంగా ఉస్తాద్‌బాబా గంధమహోత్సవం

అనుమసముద్రంపేట, మార్చి25,ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఏఎస్‌పేట లో వెలసియున్న హజరత్ మీర్జా మహ్మద్ హుసేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్‌బాబా స్వామివారి గంధమహోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంధాన్ని ఉస్తాద్‌బాబా మంజిల్ నుండి ఊరేగింపుగా భక్తి కీర్తనలు, పకీరుల జర బులు, బ్యాండ్‌మేళాలు, బాణాసంచా మోతల మధ్య మొదటగా స్థానిక పెద్ద దర్గా ఖాజా నాయబ్‌రసూల్ వారి గంధాన్ని ఎక్కించి అనంతరం ఫక్రుద్దీన్ బాబా దర్గాలో గంధం ఎక్కించారు. అక్కడి నుండి ఉస్తాద్‌బాబా దర్గాకు చేరుకొని గంధాన్ని బాబా సమాధులకు లేపనంగా చేసి ప్రత్యేక సలాములు పాడి ప్రార్థనలు చేసి దువా చేశారు. అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ గంధమహోత్సవ కార్యక్రమాలు దర్గా సజ్జాద నషీన్ ఎం.అబ్బాస్ అలీ బేగ్, మేనేజ్‌మెంట్‌మహ్మద్ రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గంధమహోత్సవానికి అతిథులుగా పెద్ద దర్గాసాని సజ్జాద నషీన్ ఎస్.జి.ఎస్.జునేద్‌పాషా, హజరత్ మౌలానా ఖారి షామహ్మద్ తాజుద్దీన్ అల్ ఉమర్‌పాషా, సజ్జాదా నషీన్ దర్గా షా రఫి ఉద్దీన్ ఖండారి, యాకూబ్ ఖాద్రి కాజీపేట , సూఫత్తుబాబా, ఎస్.జి.ఎన్.ఫయాజ్ అహ్మద్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఉస్తాద్‌బాబా కుమారులు హఫీస్ ఇబ్రహీం బేగ్, రహమతుల్లా బేగ్, హబీబుల్లా బేగ్, ఆషీఖాన్ ఉస్తాద్‌బాబా రహీం, రవూఫ్, అష్టల్ , ఇబ్రహీం, మునీం , జాకీర్ పెద్ద ఎత్తున స్థానికులు , భక్తులు పాల్గొన్నారు.

బాల చౌడేశ్వరి ఆలయంలో కాకర్ల పూజలు

వింజమూరు,మార్చి25,ప్రభాతవార్త : వింజమూరు బిసి కాలనీలోని బాలచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయగిరి తెలుగుదేశం, జనసేన , బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిసికాలనీ టిడిపి నేత నీలం పెరుమాళ్ళు అమ్మవారి ఉభయంలో భాగంగా కాకర్ల ఆలయం వద్దకు వచ్చి కాలనీవాసులతో కలసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. కాకర్ల రాకతో కాలనీలోని తెదేపా నాయకులు భాజాభజంత్రీలు, మంగళవాయిధ్యాలు, బాణాసంచా మోతలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో కాకర్ల సురేష్‌కు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఉదయగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, వింజమూరు క్లస్టర్ ఇన్‌చార్ జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, ఐటిడిపి నాయకుడు ఆరికొంట శ్రీనివాసులు, నాయకులు మం చాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి, చల్లా మాల్యాద్రి, బిసికాలనీవాసులు పాల్గొన్నారు.

అబ్దుల్‌అజీజ్‌ని కలిసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్‌ని, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సోమవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో ఆయనని కలిశాడు. అజీజ్‌కి శాలు వా కప్పిసన్మానించాడు. వారిరువురూ పలు రాజకీయ అంశాలపై చర్చిం చుకున్నారు.

స్పాట్ వాల్యూషన్ తేదీల మార్పు

నెల్లూరు,మార్చి25 ప్రభాతవార్త-విద్య ఈనెల 28వ తేదీనుండి ప్రారంభం కావాల్సిన కామర్స్,బోటనీ, జువాలజీ సబ్జెక్టుల స్పాట్ వాల్యూషన్ ఈనెల27వ తదీ నుండి ప్రారంభించనున్నామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్నీ కళాశాలల నిర్వాహకులు,ప్రిన్సిపాల్స్ ఈ మార్పును గమనించి సంభందిత లెక్చరర్స్‌ను 27వ తేదీ ఉదయం 10 గంటలలోపు వాల్యూషన్ క్యాంప్‌లో రిపోర్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈనెల 26న వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలోకి భువనేశ్వరం మిత్రులు

బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల గ్రామానికి చెందిన భువనేశ్వరం మురళీకృష్ణా తాను తన మిత్రులందరితో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.రేబాలలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈనెల 26 వ తేది రేబాల సెంటర్ నుండి టోల్ ప్లాజా వరకు బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద వున్న లేవు ట్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సాయింత్రం 4 గంటల నుండి బైకు ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు.బహిరంగ సభలో సుమారు మండలంలో గుర్తపు వున్న తన మిత్రులు పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈకార్యక్రమానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా నుండి మరికొంతమంది టిడిపి నాయకులు వస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మేల్యేగా ప్రశాంతిరెడ్డి విజయంకోసం శక్తి వంచన లేకుండాకృషి చేస్తామని అన్నారు. బెల్లంకొండ లక్ష్మయ్య,గుత్తా శ్రీనివాసులు ,చోళం వెంకయ్య,కత్తిమహేష్,రాగి రమేష్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో వైకాపా ఒక్కసీటు కూడా గెలిచే పరిస్థితి లేదు

నెల్లూరు,మార్చి25 ప్రభాతవార్త-విద్య రాష్ట్రంతోపాటూ జిల్లాలో కూడా వైకాపా పార్టీ గ్రాఫ్ పూర్తిగా దిగజారి పోయిందని, గతంలో జిల్లాలో 10కి 10 స్థానాలు సాధించిన ఆ పార్టీ నేడు ఒక్కసీటు కూడా సాధించే పరిస్థితి లేకుండా పోయిందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. వైకాపా నాయకులు తీరుకు నిరసనగా సోమవారం ఆయన నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ప్లకార్డ్ పట్టుకున్ని ధర్నాందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు నెరిసిన జుట్టుతో నెల్లూరు ఎంపీగా పోటీ చేసేందుకు విశాఖనుండి వచ్చిన విజయసాయిరెడ్డి ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్నీ ప్రచార కార్యక్రమాల్లో నాది నెల్లూరని చెప్పుకోవటం జరుగుతుందన్నారు. గత 40 ఏళ్లలో ఏనాడు జిల్లాకు మంచి చేసిన ధాఖలాలు లేవన్నారు. విపత్కర పరిస్థితులు వచ్చిన సమయంలో కూడా విజయసాయిరెడ్డి ఎక్ క్కడ ఉన్నాడో కూడా ఎవ్వరికి తెలియదని, ఎన్నికలు సమీపిస్తున్న వేళమాత్రం ఇటువంటి జిమ్మికులు చేయటం సరైన వద్దది కాదన్నారు. జిల్లాను కంచుకోటగా భావిస్తున్న వైకాపా నాయకులకు ప్రస్తుతం జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి ఉండా అని ప్రశ్ నించారు. వైకాపాకు తమ జనసేన పార్టీ అంటే , కూటమి అభ్యర్థులను చూస్తే వణుకు మెదలైందని, ఓటమి భయంతోనే వైకాపా నేతలు, నాయకులు ఇష్టను సారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమ ంత్రి ఆడిందే ఆటగా పాడిందే పాటగా రాష్ట్రంలో ఖనిజ సంపదను దోచుకుంటున్నారని,భారీ అవితీనికి పాల్పడిన వైకాపాకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. నగరంతోపాటూ జిల్లాలో కూడా జనసేన వేలమంది క్రీయాశీలక సభ్యులతో చాలా పటిష్టంగా ఉందన్నారు. కోవ్వూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హితపు పలికారు. మహిళలకు 33శాతం రిజర్వేషణ్ కల్పించాలని తమ అధనేత ఎప్పటినుండో చెబుతున్నారని, మహిళలు పోటీ చేస్తున్న తరుణంలో వారి వ్యక్తిగత జీవితం గురించి , సమాజం తలదించుకునే విధంగా మాట్లాడటం నీతి మాలిన రాజకీయాలకు ప్రత్యక్ష నిద్శనమన్నారు. సంస్కారం లేని ప్రసన్నను ఇంటికి పంపేందకు కోవూరు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు గెలిపించుకునేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హసీనా, రేణుక, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్,హేమచంద్ర, షాజహాన్, వరా, బన్నీ, బాలు, శ్రీకాంత్, వినోద్, వెంకీ,మల్లీ, శరవణ, ప్రసన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేసిన రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని వైసీపీ కార్యాలయంలో ఉదయగిరి వైసీపీ నాయకులు,కార్యకర్తలతో ఉదయగిరి వైయస్సార్‌సీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమావేశం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ పార్టీలో కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన వారై ఎక్కడా కూడా పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకించన దాఖలాలు లేవన్నారు.మిగ తా పార్టీల్లో లాగా వెన్నుపోటు రాజకీయాలు వైయస్సార్‌సీపీ నాయకులు గానీ,కార్యకర్తలు గానీ చేయరని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కొంతమంది పదవుల కోసం వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ ప్రజల అభివృద్ధి కొరకే తాము వచ్చినట్లు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు.వైసీపీ పార్టీకార్యకర్తలెవ్వరూ ప్రజలను ప్రలోభాలకు లొంగకుండా ఉండే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని మరోసారి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా కార్యచరణ చేయాలని వారికి దిశా నిర్ధేశం చేశారు.రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా ప్రజల వద్దకు చేరుకుని కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు.ఉదయగిరి మండలంలోని వైసీపీ కార్యకర్తలు,అభిమానులు,నాయకులు వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని వేరే ఎలాంటి ఆలోచనలు చేయవద్దని వారికి దిశా నిర్ధేశం చేశారు.వైసీపీ నాయకులు మూలే వినయ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి,అక్కి భాస్కర్‌రెడ్డి,గొల్లపల్లి తిరుపతయ్య,మోడి రామాంజనేయులు,వీ రారెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నారాయణని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు



నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణని టీడీపీ 44వ డివిజను ఇన్‌చార్జ్ దర్శి, హరికృష్ణతోపాటు, ఆ డివిజను ఆర్యవైశ్యులు, క్లాత్ మర్చంట్స్, ఫ్యాన్సీ అసోసియేషన్ సభ్యులు, ఈనెల 31న నగరంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్‌లో మేము నిర్వహించే, ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి మీరు తప్పకుండా రావాలని ఆహ్వానం పలికారు. సోమవారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో హరికృష్ణ నారాయణని మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకి శాలువాలు కప్పి, శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ ఆహ్వానంలో వారితోపాటు మల్లికార్జున, గోపికృష్ణ, సుబ్బయ్య, కోట మధుసూదన్‌రావు, సతీష్, కృష్ణమూర్తి, రాజా హజరత్‌బాబు, క్లాత్ మర్చంట్స్, ఫ్యాన్సీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిని ఈ సారి అసెంబ్లీకి పంపించేందుకు కృషి చేయండి

ముత్తుకూరు,మార్చి25,ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గం కోసం అహర్నిశలు కష్టపడి తన జీవితాన్ని సర్వేపల్లికి అంకితం చేసుకున్న మాజీమంత్రి సోమిరెడ్డిని సర్వేపల్లిలో గెలిపించుకుని అసెంబ్లీకి పంపాలని సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం ముత్తుకూరు మండలంలోని సోమిరెడ్డి కోడలు సృతిరెడ్డి ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశార ని,అది ప్రజలకు తెలుసని ఈసారైనాప్రజలు ఆయనపై నమ్మకం ఉంచి గెలిపించాల న్నా రు. టిడిపి,జనసేన,బిజెపి ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయన్నారు.సోమిరెడ్డిని వైసీపీ నాయ కులు ధూషించడం మంచిపద్దతి కాదన్నారు.ముత్తుకూరు మండలంలో వలసలు భారీగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి ,మల్లికార్జునయాదవ్, మునిరెడ్డి,వేకుల కోదండరామయ్య, ఏడుకొండలు,రాగాల శివకృష్ణ,షఫీఉల్లా,జనసేన నాయకులు చలపతి,బిజెపినాయకులు సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీవేణుగోపాలస్వామి వారి రథోత్సవం

బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో జరుగుతున్న శ్రీరుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి రథోత్సవం కన్నులపండగగా జరిగింది. రథోత్సవంలో పాల్గోనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొదట విశ్వక్సేన పూజ, వాస్తుహో మం,రథం గ హో మం,బలిహరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదేవిర్లతో ఉన్న స్వామి వారిని రధాదరుడ్నిచేశారు. రధాన్ని పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. పూజా కార్యక్ర మాలను ఆలయ ప్రధానార్చకులు మేళ్ల చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని టెంకాయలు కొట్టి,రధం కింద గుమ్మడికాయలు ఉంచి మొక్కులు తీర్చుకున్నారు.ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా బొమ్మర మణారెడ్డి బ్రదర్స్ అండ్ సన్స్, బొమ్మా వెంకటసుబ్బారెడ్డి బ్రదర్స్, బొమ్మా పరంధా మిరెడ్డి బ్రదర్స్, బొ మ్మ శరత్‌కుమార్‌రెడ్డి వ్యవహరించారు. పెద్ద ఎత్తున బాణా సంచిని కాల్చారు.

క్రైస్తవ మందిరాలకు రూ.45 కోట్లు

నెల్లూరు మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ హయాంలో 277 క్రైస్తవ ప్రార్థన మందిరాలకు రూ.45 కోట్లు ఇచ్చామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. సోమవారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో క్రైస్తవులతో కలిసి నారాయణ టడీపీ ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గోడపత్రికను ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ పిల్లల చదువుకోసం విదేశీ విద్య కింద 68మంది క్రైస్తవ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15లక్షలు ఇచ్చి ఉన్నత విద్యను చంద్రబాబును ప్రోత్సాహించారన్నాడు. జెరూసలేమ్ యాత్రకు 2500మందిని పంపించామన్నాడు. 4300మందికి ఉపాధి కింద సబ్సిడీ రుణాలను అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాం న్నాడు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాల్లో తీరని అన్యాయం చేశాడన్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్ క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఊరందూరు సురేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్‌లు పాల్గొన్నారు.

ఏకాంత సేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

బిట్రగుంట, మార్చి 25 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఏకాంత సేవతో ముగిశాయి. గత వారం రోజుల నుండి జరిగిన బ్రహ్మోత్సవాలలో తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. రథోత్సవానికి గతేడాదిలో జరిగిన అపశృతులను దృష్టిలో వుంచుకుని ఈ ఏడాది పటిష్ట భద్రతా చర్యలు తీసుకుని రెండు గంటల సమయంలోనే కొండబిట్రగుంట, పాతబిట్రగుంట గ్రామాల్లో రథోత్సవాన్ని విజయవంతంగా చేశారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు వివిధ రకాల పుష్పాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి పుష్పయాగాన్ని కనులపండుగగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో వివిధ శాఖల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా డివిజన్, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో దేవాదాయ అధికారుల సమక్షంలో బ్రహ్మోత్సవాలు విజయవంతమైనాయి.

కమనీయంగా శివపార్వతుల కళ్యాణం



కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ కార్యక్రమాన్ని కడుకమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య, రుత్విక్కులు శివ పార్వతుల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెనుమల్లి శ్రీహరి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

గోమతి నగర్ ఆత్మీయ సమ్మేళనం లో ఆదాల

నెల్లూరు రూరల్,మార్చి25,ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 19వ డివిజన్ గోమతి నగర్ లో దువ్వూరు అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోమతి నగర్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగ తం అందించారు.ఈ సందర్భంగా స్థాని కంగా ఉన్న పలు సమస్యలను ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసు కొచ్చారు.ఈ సందర్భంగా స్థానికులని ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను కేవలం ప్రజాసేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని,ని స్వార్థంతో నా జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.స్థానికంగా ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన భాద్యతగా కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేసిన నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో 19వ డివిజన్ నాయకులు కొండేటి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాసులు,రవీంద్రారెడ్డి తదితరులు వారి మిత్రబృందంతో కలిసి వైయ స్సార్సీపిలో చేరారు.19వ డివిజన్ గోమతి నగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి డివిజ న్ ఇంచార్జి పచ్చరవి,డివిజన్ నాయకులు జెల్లి కుమార్,జి ప్రభుదాస్,పూర్ణ చంద్రారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి గిరి తదితరులతో పాటు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన,నగర పార్టీ అధ్య క్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి,వైసీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరి,స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షమం మన ప్రభుత్వ లక్ష్యం

నెల్లూరు రూరల్,మార్చి25,ప్రభాతవార్త: నగరంలో గడపగడపకు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి,మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్,సిటీ అభ్యర్థి కలి అహ్మద్ విస్తృతంగా ప్రచారం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు సమపాలలో అందించిన ఏకైక ప్రభుత్వం మాది,అంటూ గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంచి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు.నెల్లూరు నగరంలోని 7వ డివిజన్ కాలనీ సెంటర్,చాకలిపేట,కుమ్మరి వీధి,నాగేంద్ర నగర్,తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ ఇన్చార్జి ఎండి.ఖలీల్ అహ్మద్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి మరియు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కలిసి ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ,కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలపరిచి,ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ అభ్యర్థించారు.7 డివిజన్ ఇంచార్జ్ డివిజన్ ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్,స్థానిక డివిజన్ ఇంచార్జి కిన్నెర ప్రసాద్,వైయస్సార్సీపి నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.